క్లుప్తంగా

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఎల్లారెడ్డిపేట: గుండెపోటుకు గురైన సమయంలో సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడుకోవచ్చని క్లస్టర్ వైద్యాధికారి వేణుగోపాల్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ, ఈజీఎస్, ఐకేపీ ఉద్యోగులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గుండెపోటు రాకుండా ముందస్తుగా అనేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హృద్రోగులు, మధుమేహం వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీపీఆర్‌పై అవగాహన లేని కారణంగానే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో వజీర్, ఏపీవో కొమురయ్య, ఏపీఎం మల్లేశం పాల్గొన్నారు .

ప్రపంచ మలేరియో దినోత్సవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

చందుర్తి: మండల కేంద్రంలోని పలు వీధుల్లో ప్రపంచ మలేరియో దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సంపత్ మాట్లాడుతూ దోమ తెరలు వాడడంతో మలేరియాను నివారించవచ్చునన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటిస్తే దోమల నివారణ సాధ్యమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆవ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ సిద్దోగం



రేణుక ఎల్లమ్మను దర్శించుకుంటున్న ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్దోగం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ హాజరై రేణుక ఎల్లమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీసీ ప్లాట్‌ఫామ్‌లేక నేలపై ఆరబోసిన ధాన్యం

సమస్యల నెలవు

- ఇన్‌చార్జి కార్యదర్శితో పెరుగుతున్న సమస్యలు
- విశ్రాంతి గదులు, మూత్రశాలలు లేవు
- మహిళా రైతులకు ఇబ్బంది
- ఇదీ పోతుగల్ మార్కెట్ యార్డు పరిస్థితి

ముస్తాబాద్: రైతులు పండించిన ధాన్యంపై వచ్చే కమిషన్‌ను తీసుకోవడమే తప్ప, రైతులకు కల్పించాల్సిన వసతులపై మార్కెట్ కమిటీ శీతకన్ను ప్రదర్శిస్తోంది. అన్నదాతలకు కల్పించాల్సిన మౌలిక వసతుల కల్పనలో అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారనే ఆపవాదును మూటగట్టుకుంటున్నారు. ప్రతి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో కనీసం నెల రోజులైన రైతుల బాగోగులు చూసుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఇదీ ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ప్రస్తుత పరిస్థితి. మార్కెట్ కమిటీ పరిధిలోని 22 గ్రామాల తోపాటు యార్డులో వసతులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

వ్యవసాయ మార్కెట్ తీరు



వినియోగంలో లేని షెడ్డు

➡ మూడేళ్లుగా ఇన్‌చార్జి కార్యదర్శి ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. కామారెడ్డి ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డికి పోతుగల్, గంభీరావుపేట ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.
➡ మూత్రశాల ఒకటి నిర్మించినా,అందుబాటులో లేదు. మరుగుదొడ్లు లేవు. నీటి సరఫరా లేక మహిళా రైతులు ఇబ్బంది పడుతున్నారు.
➡ పోతుగల్ యార్డులో నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయకున్నా, సింగిల్‌విండో చేపట్టే ధాన్యం సేకరణపై తమకేమి అన్నట్లుగా ఏఎంసీ వ్యవహరిస్తోంది.
➡ మార్కెట్ యార్డులో సీసీ ప్లాట్‌ఫామ్ లేదు. దీంతో రైతులు నేలపైనే కవర్లు వేసుకుని ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు.
➡ ఏడాది క్రితం నిర్మించిన షెడ్డు కేవలం పాడీ క్లీనర్లను ఉంచేందుకు వినియోగిస్తున్నారు.
➡ మండలంలో ఉన్న ఏకైక మార్కెట్ యార్డులో కనీసం గోదాం కూడా నిర్మించలేదు.
➡ అలసిపోయి వచ్చే రైతులకు కనీసం విశ్రాంతి గది కూడా లేదు. పనిచేసి విశ్రమించే రైతులు ఇబ్బంది పడుతున్నారు.
➡ పదుల సంఖ్యలో పాడీ క్లీనర్లు రిపేరుకు గురికాగా, వాటిని బాగు చేసే వారు లేరు.
➡ యార్డు ప్రహరీ వానలకు కూలింది. ఇప్పటి వరకు మరమ్మతు చేయలేదు. .
➡ కేవలం మండలంలో కేంద్రాలకు పాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, వెయింగ్ మిషన్లు, మాశ్చర్ మిషన్లను మాత్రమే సరఫరా చేస్తున్నారు.



నిరుపయోగంగా మూత్రశాలలు

సమన్వయ లోపం

పోతుగల్ మార్కెట్ యార్డులో రైతుల సమస్యల పరిష్కారానికి పాలకవర్గాలు కృషి చేసినప్పటికీ, అంతగా ప్రభావం చూపలేకపోయారు. వారి ప్రతిపాదనలకు నిధులు పూర్తిస్థాయిలో రాలేదు. ఏఎంసీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం సరిగా లేదు. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మార్కెటింగ్ శాఖ సిబ్బంది పూర్తిస్థాయిలో లేరు. ఇన్‌చార్జి కార్యదర్శితో కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో మిల్లర్లు ఏ స్థాయిలో ధాన్యం సేకరిస్తున్నారు, ఎంతమేరకు మార్కెట్ ఫీజు చెల్లిస్తున్నారనే విషయంపై స్పష్టత లేదు. సివిల్ సప్లై, రెవెన్యూ శాఖలతో మార్కెటింగ్ శాఖ సమన్వయం లేనట్లు ఆ శాఖ ఉద్యోగులే అంటున్నారు. తనిఖీ కేంద్రం కూడా నామమాత్రంగా వుంది. మిల్లర్లు, ప్రభుత్వ రంగ ఏజెన్సీలు చేస్తున్న కొనుగోళ్ల ఆధారంగానే మార్కెట్ ఫీజు వస్తుందని మార్కెటింగ్ శాఖ ఆశిస్తోంది. ఏదైనా పనిచేయాల్సి వచ్చినా, ఉన్నతాధికారులకు పంపిన ప్రతిపాదనలకు నిధులు రావడంలేదని తెలుస్తోంది. కాగా రెండు సీజన్లలో రూ.1.25 కోట్ల మార్కెటింగ్ ఫీజు ఏఎంసీకి జమ అయ్యింది. వీటితోనైన అభివృద్ధి పనులు చేయాలని కోరుతున్నారు.

పైసలు పెట్టి కవర్లు కొన్న..



వడ్లు అమ్మిన ప్రతిసారి పైసలు పెట్టి కవర్లు కొంటున్నం. మార్కెట్ యార్డులనే వడ్లు పెట్టినా మాకు టార్పాలిన్లు ఇయ్యలేదు. ఒక్క పరదాకు రోజుకు పది రూపాయల కిరాయి కడుతున్నం. మూత్రశాలలు పనిచేయడం లేదు. నీళ్ల సదుపాయం లేదు. అన్ని వసతులు కల్పిస్తే మంచిది.

– బదనకంటి దేవయ్య, రైతు, పోతుగల్

వడ్లు కిందనే ఆరబోస్తున్నం



భూమి మీదనే వడ్లు ఆరబోస్తున్నం. కవర్లు ఇయ్యలేదు. వడ్లు తెచ్చి నెలరోజులైంది. మార్కెట్ సార్లు పట్టించుకోరు. వడ్లు కొనేది మేము కాదని అంటున్నరు. మరుగుదొడ్లకు నీల్లు వస్తలేవట. ఈసారి వడ్లు జాలీ పట్టుడా వద్ద అని ఎవరు చెప్పడం లేదు. రైతులు ఉండేందుకు రూమ్‌లు కట్టాలి.

– ఈర్ల రాజయ్య, రైతు, పోతుగల్

వసతుల కల్పనకు ప్రతిపాదనలు చేశాం



పోతుగల్ ఏఎంసీలో వసతుల కల్పనకు ప్రతిపాదనలు చేశాం. మంజూరు రాగానే పనులు మొదలుపెడుతాం. ఇప్పటికీ మూడు బోర్లు వేసినం పడలేదు. నీటి సమస్య ఉంది. గోదాం, విశ్రాంతి భవనాలు నిర్మిస్తాం. టార్పాలిన్లు ఇస్తున్నాం. కొంతమంది రైతులు తీసుకున్న టార్పాలిన్లు తిరిగి ఇవ్వడం లేదు. మార్కెట్ ఫీజు వసూలు చేస్తున్నాం.

– ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి, ఏఎంసీ

సమాచారం

నేడు డయల్ యువర్ డీఎం

సిరిసిల్లటౌన్: ప్రయాణికుల సమస్యల సత్వర పరిష్కారానికి బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం చేపడుతున్నట్లు సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సిరిసిల్ల డిపో పరిధిలోని గ్రామాల ప్రజలు నేరుగా ఫోన్‌చేసి తమ సమస్యలు, సూచనలు తెలుపాలని కోరారు. ఫోన్ నంబర్ 99592 25929ను సంప్రదించాలని కోరారు.

28న ఉద్యోగ మేళా

గంభీరావుపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28 ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలిపారు. జాబ్ మేళాలో విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ, కాపీస్టోన్, హెట్రో, టాలెంట్ హబ్ వంటి సాఫ్ట్‌వేర్ పంపెనీలు, బ్యాంకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులు, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియామకం

అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం

కోనరావుపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కులేరు చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా యాస శంకరయ్య, కార్యదర్శిగా బత్తుల దీపక్, సంయుక్త కార్యదర్శిగా మాందాల సంజీవ్, కోశాధికారిగా యాస శ్రీనివాస్, సలహాదారుడిగా యాస సదానందం, ప్రకాశం, జనార్దన్, దేవానందం, చంద్రం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శ్రీనివాస్, సుకుమార్, కాంతయ్య, దినకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

'విలీన గ్రామాలపై మంత్రి కేటీఆర్ శీతకన్ను వీడాలి'

సిరిసిల్లటౌన్: విలీన గ్రామాలపై పెద్దూరు, సర్దాపూర్, పెద్దబోనాల, చిన్నబోనాల, చంద్రంపేట, రగుడు, ముష్టిపల్లిపై మంత్రి కేటీఆర్ శీతకన్ను వీడాలని బీజేపీ కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల స్థలంలో ప్లీనరీ సమావేశాన్ని నిర్వహించే హక్కు మంత్రికి లేదన్నారు. ఏడు గ్రామాలను సిరిసిల్లలో విలీనం చేసే సందర్భంలో అభివృద్ధిలో ఎక్కువ శాతం నిధులు కేటాయిస్తామన్న హామీని మంత్రి విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అభివృద్ధి లేకుండానే ప్రజలు మున్సిపల్‌కు అధికంగా పన్నులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. ఏడు గ్రామాల ప్రజలకు ఆస్తిపన్నులు జీపీ రేట్ల ప్రకారమే మరో ఐదేళ్లు తీసుకోవాలని, నిర్మాణాలకు నోచుకోకుండా ఉన్న శ్మశానవాటికలను వెంటనే కట్టించాలని డిమాండ్ చేశారు. విలీన గ్రామాలు ప్రజలు ఉపాధి హామీ తొలగింపు, మంచినీటి సమస్య, డ్రైయినేజీలు లేకపోవడం, పారిశుధ్యం అస్తవ్యస్తం, సీసీ రోడ్లు లేకపోవడం, వీధి దీపాలు లేక చీకట్లలో మగ్గడం, బతుకమ్మ ఘాట్ల నిర్మాణం లేకపోవడం, రైతులు ధాన్యం ఎండబెట్టేందుకు సరైన స్థలాలు లేకపోవడం తదితర సమస్యలతో బాధపడుతున్నారని వెంటనే వీటిపై మంత్రి కేటీఆర్ సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విలీన గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

కార్మికక్షేత్రం.. గులాబీమయం

- ప్లీనరీకి తరలివచ్చిన అభిమానులు
- అన్ని వార్డుల్లో కోలాహలం

సిరిసిల్లటౌన్: కార్మిక క్షేత్రం సిరిసిల్ల గులాబిమయమైంది. మంగళవారం సిరిసిల్ల రెండో బైపాస్ రోడ్డులో బీఆర్ఎస్ నియోజనవర్గ స్థాయి ప్లీనరీ సమావేశం మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన జరిగింది. అట్టహాసంగా జరిగిన ప్లీనరీకి అన్ని వార్డుల నుంచి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా తరలివచ్చారు. స్థానిక పాతబస్టాండులోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్‌కు చెందిన 35 అడుగుల జెండాను పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రాతినిధ్యం వహిస్తున్న 3వ వార్డులో జెండా గద్దెను ప్రారంభించి, జెండాను ఆవిష్కరించారు. అన్ని వార్డుల్లో నిర్మించిన జెండా గద్దెలను ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అన్ని ప్రధాన కూడళ్లలో పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, తోరణాలు కట్టారు. వాడవాడ నుంచి కేటీఆర్ అభిమానులు వందలాది సంఖ్యలో ఊరేగింపుగా ప్లీనరీకి తరలివచ్చారు. తెలంగాణ స్టేట్ టెక్స్‌టైల్ పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, ఆర్‌బీఎస్ కన్వీనర్ గడ్డం నర్సయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్లీనరీకి హాజరైన ప్రజాప్రతినిధులు

అటెన్షన్ ప్లీజ్



రోడ్డుపై మురుగునీరు

ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం గూడెంలో ప్రధాన రహదారిపై ఇలా మురుగునీరు పారుతోంది. రెండేళ్లుగా మురుగునీరు రోడ్డుకు ఇరువైపుల పారడంతో దుర్గంధం, దోమలు, ఈగలతో బాధపడుతున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోవడంలేదంటున్నారు. రోగాలబారిన పడుతున్న తమ బాధలను పరిష్కరించాలని కోరారు.

ప్రశ్నించాల్సిన అధికారి అశోక్, పంచాయతీ కార్యదర్శి, గూడెం
సెల్ నెంబర్ 99592 59314

ఊరూరా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



ఎల్లారెడ్డిపేట: హరిదాస్‌నగర్‌లో జెండా ఆవిష్కరణ



ముస్తాబాద్‌లో స్వీట్లు పంపిణీ



చందుర్తిలో..



గంభీరావుపేటలో..

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా ర్యాలీలు నిర్వహించి, ప్రధాన కూడళ్లు, పార్టీ కార్యాలయాల వద్ద బీఆర్ఎస్ జెండాలను ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

తంగళ్లపల్లి: మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ పడిగెల మానస, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, నాయకులు పడిగెల రాజు, సురభి నవీన్ రావు, నక్క కొమురయ్య, పెద్దూరి తిరుపతి, మోర నిర్మల, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ భూల, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, సర్పంచ్ పాటి దినాకర్, ఉపసర్పంచ్ బోయిని రవి, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కళావతి పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ, జెడ్పీటీసీ విజయ, సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, పట్టణశాఖ అధ్యక్షుడు వెంకటి యాదవ్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల గోపాల్ రావుతో పాటు జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు, విజయరామారావు, సర్వర్, నర్సింహరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, కార్యకర్తలు తరలివెళ్లారు.

చందుర్తి: చందుర్తి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, చందుర్తి సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లోని కూడళ్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచులు, బీఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న వేణు

వేములవాడఅర్బన్: అంగన్‌వాడీ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు వేణు, ప్రధానకార్యదర్శి కదారి రాములు అన్నారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చట్ట ప్రకారంగా అంగన్‌వాడీ కార్మికులకు గౌరవ వేతనంకు బదులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రవి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు పరిశీలన

ఇల్లంతకుంట: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఏపీవో చంద్రయ్య మంగళవారం పరిశీలించారు. జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు గ్రామంలోని హరిత నర్సరీని పరిశీలించారు.

అంగన్‌వాడీలో వార్షికోత్సవం

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేట అంగన్‌వాడీ సెంటర్‌లో వార్షికోత్సవం నిర్వహించారు. చిన్నారులతో ఆటా పాట కార్యక్రమాలను నిర్వహించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఇల్లంతకుంట: దళితరత్న అవార్డు తీసుకుంటున్న మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తడ్కపెల్లి భూమయ్యను అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. పసుల వెంకటి, రాజేశం, నర్సయ్య, శంకర్, వినోద్, రాకేష్, లింగం, సింహాద్రి, విజయ్, రాజు, రాములు, రాజమల్లయ్య, లక్ష్మణ్, పర్శరాములు పాల్గొన్నారు.

పంట నష్టం పరిశీలన



వరి పైరును పరిశీలిస్తున్న తహసీల్దార్ నరేశ్

బోయినపల్లి: రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం తహసీల్దార్ దర్పెల్లి నరేశ్, ఎంఏవో ప్రణిత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తడగొండ, మల్కాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ నరేశ్ కోరెం, నర్సింగాపూర్ గ్రామాల్లో పంటలను పరిశీలించారు. 375 ఎకరాల్లో వరి, 40 ఎకరాల మామిడి పంటకు నష్టం వాటిల్లినట్లు ఎంఏవో తెలిపారు. అలాగే తడగొండ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జెడ్పీటీసీ కత్తెరపాక ఉమ, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి పరిశీలించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



వరి పొలాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపల్లి, రేపాక, సోమారంపేట, వెంకట్రావుపల్లి గ్రామాల్లో సోమవారం సాయంత్రం కురిసిన వడగళ్ల వర్షం కారణంగా నష్టం జరిగిన వరి పొలాలను బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంత పంట నష్టం జరిగితే తీరిక లేని బీఆర్ఎస్ నాయకులకు ప్లీనరీ పెట్టుకోవడానికి మాత్రం సమయం ఎలా దొరుకుతుందని దుయ్యబట్టారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇప్పటి వరకు ధాన్యం తూకం వేయడం లేదని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరాకు రూ.30 వేల చొప్పున పంట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్, శ్రీనివాసరెడ్డి, శ్రావణ్, లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పరిహారం చెల్లించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాటి వెంకట్‌రెడ్డి, డిమాండ్ చేశారు.

రైతులను ఆదుకుంటాం

ఇల్లంతకుంట: వడగళ్ల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వైస్‌ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్ అన్నారు. మండలంలోని వంతడుపుల గ్రామంలో దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖ అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవో గంగా, ఉపసర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, ఆర్‌బీఎస్ గ్రామ అధ్యక్షుడు భూపతిరెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కోనరావుపేట: మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోకల రేఖ, ఎంపీటీసీ చారి, ఏవో వెంకట్రామమ్మ, డైరెక్టర్లు పల్లం సత్తయ్య, రమేశ్ రెడ్డి, గొట్టె మహేశ్వరి పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని నర్మాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడబోయిన రాజు, ఎంపీటీసీ బాలమణి, ఏఈవో ప్రవీణ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ రాజేందర్, బీఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షుడు ఆకునూరి రాజేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ యాదిలాల్, మశ్చందర్, కిషోర్ పాల్గొన్నారు.